రోడ్డు ప్రమాదంలో నవ దంపతులు మృతి

ఇచ్ఛాపురం: పెళ్లైన మూడు రోజులకే రోడ్డు ప్రమాదంలో నవ దంపతులు మృతి చెందిన హృదయ విదార ఘటన జిల్లాలో చోటు చేసుకుంది. కుటుంబసభ్యుల కథనం ప్రకారం... పట్టణంలోని బెల్లుపడకు చెందిన గవలపు వేణుకు, ఒడిశా రాష్ట్రం బరంపురానికి చెందిన సుభద్రకు ఈనెల 10న విశాఖలో వివాహమైంది. 12వ తేదీన వివాహ విందు బెల్లుపడలో నిర్వహించారు. అనంతరం బరంపురంలోని అత్తవారింటికి ఇద్దరూ ద్విచక్ర వాహనంపై వెళ్లారు. సోమవారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా బల్లిగడ పెట్రోల్ బంకువద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వారు మృతి చెందారు. దీంతో రెండు కుటుంబాల్లోనూ విషాదం చోటు చేసుకుంది. వార్డు కౌన్సిలరు ప్రదీప్ సంతాపం తెలిపారు.

ఆగని దందా

- యథేచ్ఛగా బ్లాక్ మార్కెట్‌కు తరలుతున్న రేషన్ బియ్యం
- జిల్లాలో పలుచోట్ల పట్టుబడుతున్న బియ్యం నిల్వలు
- పిర్యాధులు వస్తేనే స్పందిస్తున్న అధికారులు
- సాధారణ రోజుల్లో అంతంత మాత్రంగానే తనిఖీలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

శ్రీకాకుళం నగరంలోని జెండాలవీధికి చెందిన వ్యాపారి అంధవరపు లక్ష్మణరావు వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన రూ.51,300 విలువ గల 1350 కేజీల పిడిఎస్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు ఈనెల ఎనిమిదో తేదీన స్వాధీనం చేసుకున్నారు. బియ్యాన్ని లబ్ధిదారుల నుంచి కొనుగోలు చేసి బయట మార్కెట్‌లో అధిక ధరకు అమ్మేందుకు నిల్వ చేసినట్లు గుర్తించారు.

కోటబొమ్మాళి మండలం నిమ్మాడలో కోట్ని రామారావు ఇంట్లో అక్రమంగా నిల్వ చేసిన రూ.3.90 లక్షల విలువ గల రేషన్ బియ్యాన్ని ఈనెల ఆరో తేదీన విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. జిల్లాలో వరుసగా వెలుగు చూస్తున్న కేసులు రేషన్ బియ్యం అక్రమ రవాణా దందాకు అద్దం పడుతోంది.

మొబైల్ డిస్ట్రిబ్యూషన్ యూనిట్స్ (ఎండియు) ద్వారా ప్రభుత్వం జిల్లాలో ప్రతి నెలా సుమారు 6.58 లక్షల మంది బియ్యంతో పాటు కందిపప్పు, పంచదార అందిస్తోంది. వీరిలో రేషన్ బియ్యం అవసరం లేని వారిని వ్యాపారులు గుర్తించి, వారి నుంచి బియ్యం కొనుగోలు చేస్తున్నారు. గ్రామాలు, పట్టణాల్లోని వీధుల్లో చిన్న చిన్న కిరాణా దుకాణాలు నిర్వహిస్తున్న చిరు వ్యాపారులు కొందరు చౌక ధరల దుకాణాల ద్వారా అందిస్తున్న బియ్యాన్ని కేజీ రూ.14 నుంచి రూ.15 మధ్య కొనుగోలు చేస్తున్నట్లు తెలుస్తోంది. వాలంటీర్లే వారి వేలిముద్రలు వేసి బియ్యం అందించినట్లుగా లెక్క చూపి, అలా మిగిలిన బియ్యాన్నీ కొనుగోలు చేస్తున్న ఉదంతాలు గతంలో వెలుగు చూశాయి. లబ్ధిదారులకు కొంత సరుకు పంపిణీ చేయగా ఎండియు వాహనాలు, రేషన్ దుకాణాల్లో మిగిలిన బియ్యాన్ని వ్యాపారులు కొనుగోలు చేసి నిల్వ చేస్తున్నట్లు తెలుస్తోంది. అలా పెద్దఎత్తున బియ్యాన్ని నిల్వ చేస్తున్న క్రమంలో అధికారులకు పట్టుబడుతున్నారు. గ్రామాల్లో, వీధుల్లోని చిల్లర దుకాణాలు రూ.14 నుంచి రూ.15 మధ్య కొనుగోలు చేస్తుంటే, వాటిని పెద్ద వ్యాపారులు రూ.20 వరకు చెల్లించి కొంటున్నారు.

కొత్తూరు : అధికారులు స్వాధీనం చేసుకున్న పిడిఎస్ బియ్యం (ఫైల్)

దాడులు జరుగుతున్నా యథేచ్ఛగా రవాణా

జిల్లాలో రేషన్ బియ్యమే కొందరికి వ్యాపార సరుకుగా మారిపోయింది. బియ్యం అవసరం లేని వారి నుంచి చౌకగా కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తున్నారు. విజిలెన్స్ అధికారులు అడపాదడపా రేషన్ బియ్యం, వాహనాలు స్వాధీనం చేసుకుంటున్నా, అక్రమ రవాణాను నిలువరించలేకపోతున్నారు. ఇటీవలి కాలంలో జిల్లాలో పలుచోట్ల టన్నుల కొద్దీ బియ్యం పట్టుబడడం జిల్లాలో పరిస్థితికి అద్దం పడుతోంది. స్థానికుల నుంచి ఫిర్యాదులు వస్తేనే అధికారులు స్పందిస్తుండడంతో కొన్నిచోట్లే వెలుగు చూస్తున్నాయి. సాధారణ రోజుల్లో అధికారులు తనిఖీలు నిర్వహించకపోవడంతో యథేచ్ఛగా వ్యాపారం సాగుతోంది.

బియ్యం నిల్వలపై తనిఖీలు ఏవీ?

బియ్యంతో పట్టుబడిన వ్యక్తులకు రైసు మిల్లు ఉంటే పోనీ పౌర సరఫరాల సంస్థ ధాన్యం మర ఆడించేందుకు ఇచ్చినట్లుగా అనుకోవచ్చు. కనీసం బియ్యం వ్యాపారం చేస్తున్నా అంత పెద్ద మొత్తంలో నిల్వ ఉంచినా అర్థం ఉంది. టన్నుల కొద్దీ బియ్యం నిల్వ ఉంచడం అనేక అనుమానాలకు దారితీస్తోంది. జిల్లాలోని పలుచోట్ల ఈ దందా సాగుతోంది. రెవెన్యూ, పౌర సరఫరాల శాఖ అధికారులకు ఫిర్యాదులు వస్తేనే స్పందిస్తున్నారు తప్ప ఇతర సందర్భాల్లో స్పందించడం లేదు. రైస్‌మిల్లులు, బియ్యం వ్యాపారుల దుకాణాల్లోనూ తనిఖీలు పెద్దగా చేపట్టడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

కాకినాడ పోర్టుకు రేషన్ బియ్యం?

జిల్లాలో వ్యాపారులు కొనుగోలు చేస్తున్న రేషన్ బియ్యం కాకినాడ పోర్టుకు తరలిపోతున్నట్లు తెలుస్తోంది. అక్కడ నుంచి షిప్‌ల ద్వారా విదేశాలకు వెళ్తున్నట్లు గతంలో అనేక వార్తలు వచ్చాయి. ప్రధానంగా ఆఫ్రికన్ దేశాలకు తరలిపోతున్నట్లు తెలుస్తోంది. అక్కడ కిలో రూ.50 నుంచి రూ.60 వరకు అమ్ముడుపోతున్నట్లు రైస్ మిల్లర్ల మాటల్లో వ్యక్తమవుతోంది.

93 బస్తాల బియ్యం పట్టివేత

ప్రజాశక్తి - హిరమండలం

హిరమండలం, ఎల్ఎన్‌పేట మండలాల్లో అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. విజిలెన్స్ ఎస్‌పి సురేష్‌బాబుకు అందిన సమాచారం మేరకు హిరమండలం మండలంలోని దుర్బలాపురంలో చెక్క వెంకటరావు ఇంట్లో 30 బస్తాల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నారు. ఎల్ఎన్‌పేట మండలం పెద్దకొల్లివలసలో అప్పారావు ఇంట్లో 63 బస్తాల బియ్యాన్ని సీజ్ చేశారు. ఈ బియ్యం విలువ రూ.1.71 లక్షలు ఉంటుందని విజిలెన్స్ ఎస్ఐ బి.రామారావు తెలిపారు. దాడుల్లో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ హెచ్‌సి జి.రామ్మోహన్, పిసి శేషగిరి, లక్ష్మీనారాయణ, సిఎస్‌డిటిలు రవి, రామకృష్ణ పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న ఇపిఎస్ పెన్షనర్లు

కనీస పెన్షన్ రూ.9 వేలు ఇవ్వాలి

ఇపిఎస్ పెన్షనర్ల ధర్నా

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

అతి తక్కువ పెన్షన్‌తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఇపిఎస్ పెన్షనర్లకు న్యాయం చేయాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్‌పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.పార్వతీశం, ఎం.ఆదినారాయణ మూర్తి డిమాండ్ చేశారు. కనీస పెన్షన్ నెలకు రూ.9 వేలు, కరువు భత్యం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అసోసియేషన్ ఆధ్వర్యాన ఇపిఎస్ పెన్షనర్లు స్థానిక ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికీ సగానికి పైగా ఇపిఎస్ పెన్షనర్లకు రూ.వెయ్యి లోపు పెన్షన్ వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. 80 శాతానికి పైగా పెన్షనర్లకు రూ.రెండు వేలు లోపు మాత్రమే వస్తోందని చెప్పారు. కరువుభత్యం లేనందున జీవితాంతం అదే పెన్షన్‌తో బతకాల్సిన దుస్థితి నెలకొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని నివారించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇపిఎస్ పెన్షనర్లకు కనీస పెన్షన్ రూ.మూడు వేలు ఇస్తామని 2014 ఎన్నికల్లో బిజెపి ఎన్నికల మేనిఫెస్టోలో హామీనిచ్చి ఎనిమిదేళ్లు గడిచినా నేటికీ కార్యరూపం దాల్చలేదని విమర్శించారు. రూ.మూడు వేలు పెన్షన్ చెల్లించాలన్న కోషియార్ కమిటీ సిఫార్సునూ అమలు చేయలేదని చెప్పారు. హై పవర్ కమిటీ రిపోర్ట్ వెలుగు చూడలేదన్నారు. పెన్షన్ పెంపుదల చేయాలని పార్లమెంటరీ కమిటీ ఇచ్చిన నివేదికకు ఇంకా అంగీకారం లభించలేదని చెప్పారు. సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన హైయర్ పెన్షన్ తీర్పు అందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కనీస పెన్షన్ రూ.తొమ్మిది వేలు, ఆపై కరువుభత్యం చెల్లించాలన్నారు. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం, ఇపిఎఫ్ఒ సుప్రీంకోర్టు తీర్పుపై స్పందించకపోవడం శోచనీయమన్నారు.

దశాబ్దాల తరబడి పలు సంస్థల్లో పనిచేసి దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన ఇపిఎస్ పెన్షనర్లకు జీవిత చరమాంకంలో కనీస అవసరాలు తీరే విధంగా, గౌరవప్రదమైన జీవితం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. పెన్షన్ దయాభిక్ష కాదని సుప్రీం కోర్టే చెప్పిందని గుర్తు చేశారు. ఇపిఎస్ పెన్షనర్లకు న్యాయం చేసే దిశగా సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు బి.జనార్ధనరావు, ఎల్.అనంతరావు, కమిటీ సభ్యులు కె.వెంకటేశ్వరరావు, పి.నీలకంఠేశ్వరరావు, జి.శ్రీనివాసరావు, కె.సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

30 బస్తాల ధాన్యం దగ్ధం (6లో)

మండలి ఎన్నికల నిర్వహణకు సిద్ధం

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

శాసనమండలి ఎన్నికల నిర్వహణకు సిద్ధం కావాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ఆదేశించారు. శాసనమండలి ఎన్నికలకు సంబంధించి పట్టభద్రులు, స్థానిక సంస్థల నియోజకవర్గాల నోడల్ అధికారులతో కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసరమైతే తప్ప రెవెన్యూ సిబ్బంది ఎన్నికల సమయంలో సెలవులు పెట్టరాదన్నారు. పట్టభద్రులకు సంబంధించి 59 పోలింగ్ కేంద్రాలు, స్థానిక సంస్థల ఎన్నికలకు నాలుగు పోలింగ్ కేంద్రాలు ఉంటాయన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించాలని, పోలీసు బందోబస్తు ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిఒ, ఎపిఒలకు శిక్షణా తరగతుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డిఆర్‌డిఎ పీడీ విద్యాసాగర్, కొవ్వాడ ఎస్‌డిసిలను ఆదేశించారు. అందుబాటులో ఉన్న బ్యాలెట్ బాక్సులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. పోలింగ్‌కు సంబంధించిన మెటీరియల్ చూసుకోవాలని డిపిఒకు సూచించారు. ఎన్నికల నియమావళి సిపిఒ, సింగిల్ విండో అనుమతులు సెట్‌శ్రీ సిఇఒ చూడాలన్నారు. సూక్ష్మ పరిశీలకులుగా బ్యాంకు, పోస్టల్ సిబ్బందికి శిక్షణా తరగతులు ఏర్పాటు లీడ్ బ్యాంకు మేనేజర్ చర్యలు తీసుకోవాలని చెప్పారు. బ్యాలెట్ పేపర్ మెప్మా పీడీ, వెబ్‌కాస్టింగ్ వీడియోగ్రాఫర్లు, ఫొటోగ్రఫీ హౌసింగ్ పీడీ చూసుకోవాలని ఆదేశించారు. నామినేషన్లకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేసి సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు నివేదికలు ఎన్నికల సంఘానికి పంపేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద ఏర్పాట్లు చూసుకోవాలన్నారు. ఎన్నికల మెటీరియల్ కు సంబంధించి నోడల్ అధికారులతో డిపిఒ సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల పనులపై నిర్లక్ష్యం వహించరాదన్నారు. ఎన్నికల సామగ్రిని ముందుగానే తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ, ఆర్‌టిసి అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఆర్‌డిఒలు సీతారామ్మూర్తి, బి.శాంతి, ఉప కలెక్టర్ మురళీకృష్ణ, డిపిఒ రవికుమార్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చల్లా ఓబులేసు, ఆర్అండ్‌బి ఎస్ఇ కాంతిమతి, హౌసింగ్ పీడీ గణపతిరావు, కలెక్టరేట్ ఎఒ రాజేశ్వరరావు, తహశీల్దార్ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు

కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అధికారులను ఆదేశించారు. ఇంటర్ పరీక్షల నిర్వహణపై కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 15 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఉంటాయన్నారు. ఈనెల 15వ తేదీన మానవ నైతిక విలువలపై, 17వ తేదీన పర్యావరణ విద్యపై పరీక్షలు ఉదయం పది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉంటుందన్నారు. పరీక్షలకు జిల్లా నుంచి 51,475 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఇందులో ఇంటర్ ప్రథమ సంవత్సర విద్యార్థులు 25,581 మంది కాగా, 25,894 మంది ద్వితీయ సంవత్సర విద్యార్థులు ఉన్నట్లు చెప్పారు. జిల్లావ్యాప్తంగా 109 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలన్నారు. పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు చేరుకునేందుకు అవసరమైన ఆర్‌టిసి బస్సులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలన్నారు. ఇంటర్ పరీక్షలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆర్ఐఒ ఎస్.తవిటినాయుడు మాట్లాడుతూ ప్రశ్నాపత్రాలు తీసుకెళ్లే వాహనాల వెంట పోలీసులు కావాలన్నారు. సమావేశంలో డిఎస్‌పి మహేంద్ర, విద్యాశాఖ నుండి ఎసిఇ లియాఖత్ అలీఖాన్, అర్బన్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కృష్ణమోహన్, సిఐ తిరుపతిరావు, ఎస్ఐ నారాయణరావు, విద్యుత్, పోస్టల్, ఆర్‌టిసి ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలి

ప్రజాశక్తి - ఆమదాలవలస

మండలంలోని మండాది వద్ద లారీ ఢీకొన్న ఘటనలో మృతి చెందిన నలుగురు ఉపాధి హామీ కూలీల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున నష్టపరిహారాన్ని అందజేయాలని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలను సోమవారం పరామర్శించి ఘటనకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. డ్వామా పీడీ జి.చిట్టిరాజుకు ఫోన్ చేసి ప్రమాద బాధితులకు అందే నష్టపరిహారం గురించి ఆరా తీశారు. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో 18 నుంచి 70 ఏళ్ల మధ్య గల వ్యక్తులు చనిపోతే చంద్రన్న బీమా పథకం ద్వారా రూ.ఐదు లక్షలు అందేదని తెలిపారు. ప్రజల అవసరాలను తీర్చడమే గుడ్ గవర్నెన్స్ అని, వైసిపి ప్రభుత్వం ప్రజల కష్ట సుఖాలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. నవరత్నాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి ప్రజలకు ఆసరాగా నిలిచే పథకాలను రద్దు చేసిందదని, అందులో ఒకటి చంద్రన్న బీమా పథకం అని తెలిపారు. వైఎస్ఆర్ బీమా పేరుకేనని, ఈ పథకం కింద నాలుగేళ్లలో రెండు వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎందుకోసమని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే తమ్మినేని సీతారాం బాధితులను పరామర్శించడానికి ఏదో కారణం చెప్తున్నారని తెలిపారు. ఆయన రాకపోతే జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు, మండలంలోని ఎంపిపి, జెడ్‌పిటిసిలు ఏమయ్యారని ప్రశ్నించారు.

ఉపాధి హామీ కూలీలను ఢీకొన్న లారీ విజయనగరం వైసిపి ముఖ్య నాయకునికి చెందిందని తెలుస్తోందని, అందుకే వైసిపి నాయకులు ఎవరూ పరామర్శకు రాలేదన్న అనుమానం కలుగుతోందన్నారు. ప్రమాదం సంభవించిన రోజున ఆ లారీ ఒడిశా నుంచి అక్రమంగా ఇసుకను తరలించడానికి వచ్చిందని ఆరోపించారు. ఈ కేసుపై ఎస్‌పి ప్రత్యేక దృష్టిసారించి నిజానిజాలను వెలికితీయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ బొడ్డేపల్లి గౌరీపతి, ఎంపిటిసి గొర్లె సూర్యం, మాజీ సర్పంచ్ బొడ్డేపల్లి మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శిస్తున్న రవికుమార్

'స్పందన'కు 213 వినతులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

స్పందనలో ఫిర్యాదు చేసిన అనంతరం మాట్లాడుతున్న సానివాడ రైతులు

నగరంలోని జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి పలు సమస్యలపై జిల్లావ్యాప్తంగా 213 వినతులు వచ్చాయి. కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ వినతులను స్వీకరించారు. ధాన్యం కొనుగోలుకు గడువు పెంచడంతో పాటు రైతులు పండించిన శత శాతం పంటను కొనుగోలు చేయాలని పలు ప్రాంతాల నుంచి వచ్చిన రైతులు కలెక్టర్‌ను కోరారు. కోమటిచెరువు ఆక్రమణలు తొలగించి ఆయకట్టుకు సాగునీరు అందించాలని శ్రీకాకుళం మండలంలోని సానివాడకు వినతిపత్రం అందజేశారు. చెరువు ఆక్రమణదారుల్లో ఒక ప్రభుత్వ ఉద్యోగితో పాటు రాజకీయ నాయకులు ఉన్నారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీముఖలింగేశ్వర స్వామి ఆలయంలో విఐపి ప్రోటోకాల్ వల్ల శాంతిభద్రతల సమస్య ఎదురవుతోందని ఆలయ శ్రీముఖలింగం ఆలయ ప్రధాన అర్చకులు నాయుడుగారి రాజశేఖర్ వినతిపత్రం అందజేశారు. వీటితోపాటు వ్యక్తిగత, సామాజిక అవసరాలను పరిష్కరించాలని కోరుతూ వినతులు వచ్చాయి. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.రాజేశ్వరి, డిఆర్‌డిఎ పీడీ విద్యాసాగర్, జెడ్‌పి సిఇఒ ఆర్.వెంకట్రామన్, జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్, డిఇఒ జి.పగడాలమ్మ, సమగ్ర శిక్ష ఎపిసి ఆర్.జయప్రకాష్, డిఎంహెచ్ఒ బి.మీనాక్షి పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM.
H.M.O.P.No 86/2022

Between: **Panga @Tandyala Pavani** ..Petitioner

And: **Panga Laxminarayana** ...Respondent

To,
Panga Laxminarayana, S/o late Ramulu,aged 32 years, Hindu, residing at peddabammidi village,Kotabommali mandal, Srikakulam District

NOTICE

Take notice that the above HMOP No 86/2022 filed by the above named petitioner the matter is posted on **17-02-2023 at 10.30 AM.,** before the Honourable additional Senior Civil Judge Court Srika kulam, and if you wasn't to contest the matter you may do so either in person or by a duly instructed pleader and if you fail to attend matter will be decided in your absence and expert.

// By court order //

Tangi Siva Prasad Rao
Advocate,
Srikakulam
Cell: 8074221503

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM. I.P. 22/2019

Between:
Ippili Tirumalarao ..Petitioner.
And:
Ari Akkayya and 63 others .. Respondents

R59: Badaga Prabhavathi w/o Apparao, aged 28 Years, Hindu, household duties, Vandava Village, Veeraghattam mandal, srikakulam district.

NOTICE

Take notice that the insolvency petition filed by the above named petitioner is posted on **24-02-2023 at 10.30 AM.,** before the Honourable principal Senior Civil Judge Court Srikakulam, and if you wasn't to contest the matter you may do so either in person or by a duly instructed pleader and if you fail to attend matter will be decided in your absence and expert.

// By court order //

Tangi Siva Prasad Rao
Advocate,
Srikakulam
Cell: 8074221503

IN THE HONOURABLE COURT OF THE FIRST ADDITIONAL DISTRICT JUDGE AT SRIKAKULAM.
IA.10/2023 IN OS 38/2022

Between:
Chintada Apparao & another ..Petitioners/Plaintiffs
And: **Chintada Ramarao & 11 others** .. Respondents/Defendants

To
R9: Muddada RajaGopal Rao S/o Late Muddada Pentayya, aged 48 Years, D.No: 2-99, Dandemvalasa Village, Turakapeta Post, Amadalavalasa Mandal, srikakulam District.

NOTICE

Take notice that the above **IA.10/2023 IN OS 38/2022** this Suit filed by the above named petitioner/Plaintiffs the above suit and IA is posted on **24-02-2023 at 10.30 AM.,** before the 1st additional District Judge Court Srikakulam, and if you wasn't to contest the matter you may do so either in person or by a duly instructed pleader and if you fail to attend matter will be decided in your absence and expert.

// By court order //

Chowdari Lakshmana Rao
Advocate,
Srikakulam
Cell: 96040780728

మహారాజశ్రీ శ్రీకాకుళం ప్రిన్సిపల్ సీనియరు సివిల్ జడ్జీ వారి కోర్టులో శ్రీకాకుళం
E.P.264/2022 in O.S. 225/2022

Between: **Lingiberi Venkata SrinivasaRao** ..Decree Holder
And: **Kasimikota Saraswathi and others** ..Judgement Debtors

To, JDRS:
1. Kasimikota Saraswathi W/o Late Ramarao, 58 Years. R/o Door No. 1-12-41, Balaga, Srikakulam Town and District.
2. Kasimikota Tulasi Lakshmi, D/0 Late RamaRao, 38 Years, Rest dito.
3. Kasimikota Bhavani D/o Late Ramarao, 34 Years, Rest dito.

పై నంబరు **E.P** లో మీకు ఆర్డర్ 21 రూల్ 54 **C.P.C** నోటీసులో మీ హాజరు నిమిత్తం **తే॥ 27-02-2023 దీనకు** వాయిదా అయియున్నది. కావున మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని వాయిదా నాడు అనగా **తే॥27-02-2023** దీన **ఉదయం10.30 గం॥ ని॥** లకుపై కోర్టులో హాజరై మీకుగల ఆక్షేపణలు పై కేసులో తెలియ పర్చకో వలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించ బడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఆర్. రుద్ర శేఖర్‌రావు
న్యాయవాది, శ్రీకాకుళం. ఫోన్: 9440343530

ప్రేమ ఎంత మధురం

నేడు ప్రపంచ ప్రేమికుల దినోత్సవం

'ప్రేమను ప్రేమతో ప్రేమగా ప్రేమిస్తే.. ప్రేమించ బడిన ప్రేమ ప్రేమించిన ప్రేమను ప్రేమతో ప్రేమిస్తుంది.' అని ఓ సినీ రచయిత చెప్పాడు. గుప్పెడంత గుండె చెప్పలేనన్ని భావాల సమ్మేళనం. రెండక్షరాల ప్రేమ అంతులేని అనిర్వచనీయ భావాల సంగమం. అందుకే ప్రేమ బాసలకు 'హృదయాకారం' శాశ్వత చిహ్నంగా మారింది. ప్రేమ విశ్వజనీనమైనది. దాన్ని ఏ అడ్డుగోడలూ నిలువరించలేవు. రాజైనా.. పేదైనా ప్రేమకు అనర్హులు కారెవ్వరు. ప్రేమ ఆరాధనగా మారితే త్యాగానికైనా సిద్ధమవుతుంది. ప్రేమించిన వారి కోసం ఎండాకైనా ప్రయాణించే తెగింపు నేర్పుతుంది. చరిత్ర వదిలి వెళ్లిన నిజాలెన్నో ఇందుకు సాక్ష్యం. నిజమైన ప్రేమికుడు త్యాగాన్ని కోరుకుంటాడు. మనసు లోతుల్లోని ప్రేమ పెదవి దాటి హృదయం చేరాలంటే ఓ క్షణం కావాలి. ఆ క్షణం కోసం ఎదురు చూసే ప్రేమికులు ఏటా ఫిబ్రవరి 14న ప్రేమికుల రోజుగా జరుపుకుంటారు.

లవర్స్ డే ఎలా వచ్చింది?

క్రీస్తుశకం 270లో రోమ్ సామ్రాజ్యాధిపతి కుమార్తెను వాలంటైన్ అనే సామాన్యుడు ప్రేమిస్తాడు. ఆమె కూడా ఆయన్ని ప్రేమిస్తుంది. వీరి ప్రేమ నచ్చని చక్రవర్తి బతికుండగానే వాలంటైన్‌ను సమాధి చేస్తాడు. ఈ సంఘటన జరిగింది ఫిబ్రవరి 14. ఈ విషయం విన్న యువరాణి కూడా ఆత్మహత్య చేసుకుంటుంది. వీరి ప్రేమను స్ఫురణకు తెస్తూ పాశ్చాత్య ప్రపంచం 'లవర్స్ డే'గా వేడుకలు నిర్వహిస్తోంది. ఎక్కువ మంది ఈ కథనే చెప్పుకుంటున్నారు.

జీవితంలో ఓ భాగం ప్రేమ

ప్రజాశక్తి - శ్రీకాకుళం

మనిషి బాల్యం నుంచి ఎన్నో దశలను దాటుకుంటూ ఎదుగుతాడు. కాని తన హృదయాన్ని తాకే ప్రేమ మాయలో పడి అదే జీవితమనుకుని, అదే లేకపోతే జీవితం లేనట్టు భావిస్తూ... కోల్పోయిన ప్రేమను తలచుకుంటూ తమ ప్రాణాలను సైతం త్యాగం చేసుకుని తమపై ఎన్నో ఆశలు పెట్టుకున్న కన్నవారిని, తోబుట్టిన వారిని, స్నేహితులను కన్నీటి సంద్రంలో ముంచెల్లిపోతున్నారు. మిత్రమా... జీవితంలో ప్రేమనేది ఒక అందమైన అనుభవమే కావచ్చు... కాని ఒక్క విషయం ఎప్పటికీ మర్చిపోకూడదు. యవ్వన ప్రాయంలో మనసులో అలజడి రేపే ప్రేమే జీవితం కాదు. ప్రేమ జీవితంలో ఒక భాగం మాత్రమే. అందమైన ఈ లోకంలో ఎన్నో అనుభూతులు ఉన్నాయి. వాటిని మనసుపెట్టి ఆశ్వాదించేవారే ధన్యులు. జీవితంలో విజయం సాధిస్తే ప్రేమేంటి మిత్రమా... ఈ లోకమే నీ ప్రేమ కోసం పరితపిస్తుంది. నీ లక్ష్యం వైపుకు అడుగులు వెయ్యి... నీపై ఎన్నో ఆశలు పెట్టుకున్న వారిని సంతోషపెట్టడంలోనే నిజమైన ఆనందం, ప్రేమ దాగుందనే అక్షర సత్యాన్ని ఎప్పటికీ మర్చిపోకు. పడినా లేచే కెరటాలను ఆదర్శంగా తీసుకుని విజయం వైపుకు నీ పయనాన్ని కొనసాగిస్తే మీరే విజేతలవుతారు.

ప్రేమను గెలవలేకపోయావని లక్ష్యాన్ని విడవకు. కుదిరితే పరిగెత్తు... లేకపోతే నడువు... అదీ చేతకాకపోతే పాకుతూ పో... అంతేకాని ఒకేచోట అలా కదలకుండా ఉండిపోకు. ప్రేమించిన వాళ్లు దూరం అయ్యారని అలాగే ఉండిపోతే ఎలా? దేహానికి తప్ప దాహానికి పనికిరాని ఆ సముద్రపు కెరటాలే ఎగసి ఎగసి పడుతుంటే... తలచుకుంటే నీ బతుకు ఇంతే అన్నవాళ్లు కూడా నీ ముందు తలదించుకునేలా చేయగల సత్తానీది. అలాంటిది ఇప్పుడొచ్చిన ఆ కాస్త కష్టానికే తలొంచేస్తే ఎలా?. సృష్టిలో చలనం ఉన్నది ఏదీ ఆగిపోకూడదు. పారే నది... వీచే గాలి... ఊగే చెట్టు... ఉదయించే సూర్యుడు... అనుకున్నది సాధించాలని నిలో కసికసిగా ప్రవహిస్తుందే ఆ నెత్తురుతో సహా ఏదీ ఆగిపోవడానికి వీల్లేదు. లే... బయలుదేరు... నిన్ను కదలనివ్వకుండా చేసిన ఆ మానసిక బాధల సంకెళ్లను తెంచుకో... పడ్డ చోటు నుంచే పరుగు మొదలుపెట్టు. నువ్వు నిద్రపోయే పరుపు నిన్ను చీదరించుకోక ముందే బద్ధకాన్ని వదిలేయ్. నీ అద్దం నిన్ను ప్రశ్నించకముందే సమాధానాన్ని వెతుక్కో. నీ నీడ నిన్ను వదిలేయక ముందే వెలుగులోకి వచ్చేయ్. మళ్లీ చెపుతున్నా... కన్నీళ్లు కారిస్తే కాదు చెమట చుక్కలు చిందిస్తేనే చరిత్రను రాయగలవని తెలుసుకో. చదివితే ఇవి పదాలు మాత్రమే, ఆచరిస్తే అస్త్రాలు అవుతాయి. మీ ప్రేమ విజయంవైపు అడుగులు వేయాలని ఆకాంక్షిస్తూ... అందరికీ ప్రేమికుల రోజు శుభాకాంక్షలు.

జీవితంలో స్థిరపడ్డాకే పెళ్లి

ప్రేమ వివాహం చేసుకోవడానికి ఇంతకంటే... గొప్పమార్గం ఉండదు అనేది మా భావన.. మేమిద్దరం మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చినవాళ్లం. ఇంటర్మీడియట్ వేర్వేరు ప్రాంతాల్లో పూర్తి చేసుకుని వచ్చాం. డిగ్రీలో పరిచయం అయ్యాం. క్లాసులో ఫస్ట్ రావడానికి మా ఇద్దరి మధ్యనే పోటీ. మొదటి ఏడాది ఫస్ట్ ఒకరికొస్తే, రెండో ఏడాది మరొకరికి ఫస్ట్ వచ్చేవాళ్లం. పోటాపోటీగా చదువుకున్న మేము జీవితాల్లో స్థిరపడాలని ప్రణాళిక వేశాం. ఆ తర్వాతే పెళ్లిళ్లు చేసుకోవాలి అని బహిరంగంగా చెప్పాం. ఎవరినో చేసుకోవడం ఎందుకు మీరిద్దరూ పెళ్లి చేసుకోండని మిత్రులు ప్రోత్సాహించారు. ఒకరి మీద మరొకరికి ఉన్న ఇష్టాన్ని పెళ్లి పీటల వరకూ తీసుకెళ్లాలని నిర్ణయం తీసుకున్నాం. ఉద్యోగాలు వస్తేనే అని స్వీయ షరతు విధించుకున్నాం. ఉద్యోగాల్లో చేరిన తర్వాత కులాలు వేరైనా ఇరు పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకున్నాం. జీవితమంటే రెండున్నర గంటల సినిమా కాదు. పెళ్లైన నాటి నుండి 60 ఏళ్ల భవిష్యత్ ప్రణాళిక. కాబట్టి ఆర్థికంగా సెటిల్ కాకుండా చేసుకునే పెళ్లిళ్లు ఫెయిల్యూర్ లవ్ స్టోరీగానే పరిగణించాలి.

-దుగ్గివలస రాంప్రసాద్, భవానీ, శ్రీకాకుళం

పరస్పర అవగాహన అవసరం

ప్రేమించి వివాహం చేసుకున్న తరువాత ఇరు కుటుంబాల మధ్య పరస్పర అవగాహన అవసరం. అప్పుడే ఇరు కుటుంబాలు అన్యోన్యంగా ఉంటాయి. వాస్తవంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రేమ పెళ్లిళ్లకు సహజంగా అంగీకరించరు. ఇరువురు మనస్సులు ఒక ఒప్పందానికి వచ్చిన తర్వాత ముందుగా పెద్దలను ఒప్పించాలి, మారుతున్న కాలం, పరిస్థితులను వారికి అవగాహన కల్పించాలి. ఆ తర్వాత ఇరు కుటుంబాల వారు సఖ్యతగా అర్థం చేసుకునే విధంగా ఉండాలి. అప్పుడే బంధాలు బలపడతాయి. ఇరువురు ఒక అంగీకారానికి వచ్చిన తర్వాతనే పెళ్లి జరిపించుకోవాలి. ప్రేమ వివాహలపై సమాజంలో ఉన్న భావాల్లో మార్పులు రావాలి. ఇంకా చైతన్యం ఆవసరం. మాకు వివాహం జరిగి పదేళ్లు అయ్యింది. మేము అన్యోన్యంగానే జీవిస్తున్నాం. మాకు బాబు యువాన్, పాప సాత్విక లేఖన.

-బోట్ట వెంకట్, హేమలత, శ్రీనివాసనగర్, టెక్కలి

ప్రేమించడమే నేరమా!

భాషలు వేరైనా భావాలు ఒక్కటే
మనసులు వేరైనా మమతానురాగాలు ఒక్కటే
దారులు వేరైనా గమ్యం ఒక్కటే

నువ్వు నేను వేరైనా మన ప్రేమ ఒక్కటే.. అని అనుకున్నాడు ఓ యువకుడు. కులం, రంగు ముఖ్యం కాదు.. మనసు అని నమ్మాడు శ్రీకాంత్ (పేరు మార్చబడింది). అప్పు చేసి మరీ సినిమాలు, షికార్లుకు ప్రేయసిని తీసుకెళ్లాడు. ఖరీదైన గిఫ్ట్‌లు కొని ఇచ్చాడు. ప్రేయసి కూడా నువ్వే నా సర్వస్వం అని చెప్పగానే తనని తానే మైమరిచిపోయాడు. కొన్నాళ్ల హాయిగా సాగిన వీరి ప్రేమను మరో మెట్టు ఎక్కించే ప్రయత్నం చేశారు. తమను కన్న తల్లిదండ్రులకు విషయాన్ని చెప్పారు. శ్రీకాంత్ తల్లిదండ్రులు కులాలు వేరు కావడంతో నో చెప్పారు. పెళ్లి వయస్సు నీకు ఇంకా రాలేదు. జీవితంలో స్థిరపడు తరువాత చూద్దామని చెప్పారు. ప్రేయసి ఇంట్లో పెళ్లికి ఒకే చెప్పారు. యువకుడు ప్రతి రోజూ తాను ప్రేమించిన అమ్మాయితో పెళ్లి చేయాలని తల్లిదండ్రులను వేధించడం సాగాడు. భోజనం తినకపోవడం, ఇంట్లో సామాన్లు బద్దలు కొట్టడం చేశాడు. అక్కడితో ఆగకుండా బ్లేడుతో చేతిని కోసుకోవడం, ఇంటి మేడపై నుంచి దూకడం ఇలా ఎన్ని ఉపాయాలు ఉంటే అన్నీ వాడేశాడు. చివరకు తల్లిదండ్రులు నీ సుఖం మాకు ముఖ్యం. నీకు నచ్చిన అమ్మాయిని పెళ్లి చేసుకో.. నీకు రావాల్సిన ఆస్తిలో వాటా ఇచ్చేస్తాం.. ఇంటికి దూరంగా.. వేరేగా బతుకు అని శ్రీకాంత్ తండ్రి కండీషన్ పెట్టారు. ప్రేమించడం సులభం. పెళ్లి చేసుకుని వచ్చిన అమ్మాయిని పెంచడం ఎంత కష్టమో తెలియాలనే ఆ తండ్రి ఆ షరతు విధించాడు. ఏం చెప్పాలో తెలియక జరిగిన విషయాన్ని యువతికి వెళ్లి యువకుడు చెప్పాడు. యువతి మాత్రం నీతో పాటు నీ కుటుంబం కావాలని, నీ సొంత ఇంట్లో ఉందాం. బయట వద్దని చెప్పింది. ప్రియుని ఆస్తిపై కన్నేసిందని తెలియక యువకుడు బ్లైండ్‌గా నమ్మేశాడు. చివరకు ప్రేమించిన వాడి కంటే ఎక్కువ ఆస్తి ఉందని మరో యువకుడిని పెళ్లి చేసుకుంది. విషయం తెలుసుకున్న ప్రియుడు ఆమె వద్దకు వెళ్లి ప్రశ్నించగా మీ ఇంట్లో వారు తనను బెదిరించారని నమ్మబలికింది. దీంతో దేవదాసుగా మారిన యువకునికి మూడు నెలల తరువాత ప్రేమించిన ఆమె ఫోన్ చేసింది. నా భర్త నను వేధిస్తున్నాడు. నీ వల్లే నేను గర్భం దాల్చాను. నన్ను మీ ఇంటికి తీసుకెళు అని ఆ ఫోన్ వచ్చింది. నా ప్రమేయం లేకుండా ఆమె గర్భం దాల్చడం ఏమిటని శ్రీకాంత్ సందేహించాడు. ఆమె ఇంటికి వెళ్లి మాట్లాడగా నీ వల్లే నేను గర్భం దాల్చాను. అబార్షన్ చేయించుకోడడానికి రూ.50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఆగ్రహించిన శ్రీకాంత్ నా తల్లిదండ్రుల కంటే నిన్ను పిచ్చిగా నమ్మాను. నాకు తగిన సాస్తి చేశావని అన్నాడు. నేను పైసా కూడా ఇవ్వను. నీకు నచ్చింది చేసుకో అని చెప్పి వచ్చేశాడు. ఆమె నువ్వు డబ్బులు ఇవ్వకుంటే మీ అమ్మా, నాన్నలను పోలీస్ స్టేషన్‌కు ఈడ్చుతానని బెదిరించింది. చివరకు తాను మోసపోయానని గ్రహించిన యువకుడు తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో వెళ్లి తలుపు వేసుకున్నాడు. ఐ మిస్ యు అమ్మా, నాన్న. మిమ్మల్ని ఇన్నాళ్లు బాధపెట్టాను. నన్ను క్షమించడని వీడియో రికార్డు చేసి, ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ప్రేమ అంటేనే త్యాగం. కొందరు స్వార్థపూరిత ప్రేమ కోసం నిజమైన ప్రేమికులు క్షణికావేశంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఆ ఒక్క క్షణం ఈ యువకుడు ఆలోచించి ఉంటే తల్లిదండ్రులకు పుత్ర శోకం మిగిలి ఉండేదికాదు.

వచ్చే ఎన్నికల్లో వైసిపి ఓటమి ఖాయం

మాజీ మంత్రి గౌతు శివాజీ

పుస్తకాన్ని ఆవిష్కరించిన గౌతు శివాజీ

ప్రజాశక్తి - పలాస

రక్త సంబంధీకులను సైతం కడతేర్చి వైసిపి అధికారం చేపట్టిందని మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజీ ఆరోపించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో జగనాసుర రక్తచరిత్ర పుస్తకం మీడియాకు విడుదల చేశారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఇంతటి దిగ్భ్రాంతికరమైన విషయాలు చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాలు ఆరోగ్యకరంగా ఉండాలే కాని హానికరంగా ఉండకూడదని హితవు పలికారు. త్వరలో సిబిఐ వివేకా హత్యకేసును ఛేదిస్తుందని, నిజానిజాలు ప్రజలకు తెలుస్తాయన్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోని, మరోసారి ఇటువంటి సంస్కృతి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రానికి మంచి జరుగుతుందని, ప్రజలు ఒన్ టైమ్ ముఖ్యమంత్రిని చూశారు, రాబోయే ఎన్నికల్లో వైసిపి పార్టీపై కసి తీర్చుకుంటారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విఠల్, మోహనరావు, దుర్యోధన, నాగరాజు, లక్ష్మణకుమార్, సంతోష్, శశిభూషణ్, ఉమామహేశ్వరరావు, కుర్మారావు, సాంబమూర్తి, నవీన్, సూర్యనారాయణ, జోగారావు, దానయ్య, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన సచివాలయ ఉద్యోగులు

వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

ఆమదాలవలస : సచివాలయ ఉద్యోగుల ప్రొబేషన్‌ను డిక్లరేషన్ చేయాలని గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (384/2022) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూన వెంకట సత్యనారాయణ కోరారు. కలెక్టరేట్‌లోని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్‌ను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో రెండో విడత సచివాలయ ఉద్యోగం విధుల్లోకి వచ్చిన (2020-21) ప్రొబేషన్ డిక్లరేషన్‌కు చేయాలని కోరామని తెలిపారు. అదేవిధంగా విధులు నిర్వర్తిస్తూ మృతి చెందిన గ్రామ వార్డు ఉద్యోగుల కుటుంబాలకు వారి అర్హతను బట్టి కారుణ్య నియామకాలు కల్పించాలని కోరారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారని అన్నారు. జిల్లాకు సంబంధించి జీఎస్‌డబ్ల్యూఎస్ నోడల్ అధికారితో మాట్లాడి వీలైనంత త్వరగా ప్రొఫెషన్ డిక్లరేషన్ అయ్యేందుకు కృషి చేస్తామని అన్నారు. ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలను తప్పకుండా కల్పిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. గ్రామ వార్డు సచివాలయ సంఘ జిల్లా అధ్యక్షుడు దవళ జానకిరామ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి దుర్గాప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రవికుమార్‌సాహు, అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

ఎస్‌పి స్పందనకు 34 వినతులు

చెక్కును అందజేస్తున్న ఎస్‌పి రాధిక

శ్రీకాకుళం అర్బన్: స్పందన కార్యక్రమంలో వచ్చే ప్రజల అర్జీలు పరిష్కరించడంలో జాప్యం ఉండరాదని, అర్జీలపై సత్వరం స్పందించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఎస్‌పి జి.ఆర్.రాధిక పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు 34 మంది ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించి క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఫిర్యాదుదారులతో స్వయంగా ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. స్పందన ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. కుటుంబ తగాదాలు నాలుగు, మోసపూరితమైనవి ఐదు, సివిల్ తగాదాల ఆరు, మిస్సింగ్ రెండు, హెర్సెంట్ అర్జీలు మూడు, ఇతర రకాలైన వినతులు మూడు, ఆస్తి తగాదాలు ఐదు, పాత అర్జీలు ఆరు వచ్చారు. అనంతరం చెక్కును అందజేశారు. కార్యక్రమంలో దిశ పోలీస్ స్టేషన్ డిఎస్‌పి ఎస్.వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

రెండు బైక్‌లు వేలం

టెక్కలి రూరల్: టెక్కలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ కేసులో సీజ్ చేసిన ఏడు ద్వీచక్ర వాహనాలను సోమవారం వేలం పాట నిర్వహించారు. పాటదారులు ద్వీచక్ర వాహనాలు వేలం పాడినట్లు ఎస్ఐ ఎల్.రామకృష్ణ తెలిపారు. ఏడు వాహనాలకు పల్సర్ ద్వీచక్రవాహనం రూ.55వేలు, హీరో హోండా వాహనం రూ.10వేలకు పాడినట్లు ఎస్ఐ తెలిపారు. ఐదు వాహనాలకు తరువాత వేలం నిర్వహిస్తామని చెప్పారు.

ఇద్దరు అరెస్టు

మెళియాపుట్టి : నాటు సారా అక్రమంగా తరలిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ టి.రాజేష్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ముందస్తు సమాచారం రావడంతో మండలంలోని బాణాపురం జంక్షన్ వద్ద మాటు వేశామని చెప్పారు. పెద్ద గుమ్మడికి చెందిన ఇద్దరు వ్యక్తులు సుమారు పది లీటర్ల నాటుసారాను తరలిస్తుండగా పట్టుకున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో ఎఎస్ఐలు నర్సింగరావు, అప్పన్న, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

సామాన్యుని వార్తా సాధనం రేడియో

రేడియో దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సభ్యులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఆకాశవాణి నాటికి నేటికి ప్రజల్లో విశ్వసనీయ సాధనంగా నిలుస్తుందని ఇంటాక్ అదనపు కన్వీనర్ వావిలపల్లి జగన్నాథనాయుడు అన్నారు. నగరంలోని లయన్స్‌క్లబ కార్యాలయంలో లయన్స్ క్లబ్ సెంట్రల్, ఇంటాక్ సంయుక్తంగా ప్రపంచ రేడియో దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్తలు, సమాచారం, వినోదం, విజ్ఞానం విషయాల్లో ప్రధాన మీడియాకు ధీటుగా ప్రత్యామ్నాయ శక్తిగా ఒక్క రేడియో మాత్రమే నిలుస్తుందని పేర్కొన్నారు. 1920 దశకంలో అందుబాటులోనికి వచ్చిన రేడియో ప్రసారాలను ప్రజలు అత్యద్భుతంగా ఆదరించారని అన్నారు. ప్రపంచ స్థాయి వార్తా ప్రసారాలను ప్రజలకు సకాలంలో అందించడంలో ఆకాశవాణి అగ్రభాగన ఉందని తెలిపారు. ఇంజినీర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వి.ప్రసాద్ మాట్లాడుతూ నిత్యం సమగ్ర, జాతీయ, అంతర్జాతీయ, సమాచారాన్ని, విశ్లేషణలను ప్రజలకు అందించడంలో రేడియో మొదటి స్థానంలో ఉంటుందని అన్నారు. వాకర్స్ ఇంటర్నేషనల్ కో-ఆర్డినేటర్ మాట్లాడుతూ వ్యవసాయం, సాగునీటి, విద్య సమాచారాలను ప్రజలకు చేరువచేయడంలో రేడియో పాత్ర అమోఘం అని పేర్కొన్నారు. ఆర్ట్స్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ బి.పోలీస్ మాట్లాడుతూ కోవిడ్ విపత్కర పరిస్థితుల్లో ఆకాశవాణి అందించే సేవలు వెలకట్టలేనివని అన్నారు. అనంతరం కేక్‌ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో ఆకాశవాణి జిల్లా ప్రతినిధి ఎస్.జోగినాయుడు, రోటరీ ప్రతినిధులు ఎం.జగన్మోహనరావు, ప్రసాద్, పి.పృధ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

'అరసం' రాష్ట్ర అధ్యక్ష కార్యవర్గంలో ధర్మారావుకు చోటు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

అభ్యుదయ రచయితల సంఘం (అరసం) రాష్ట్ర అధ్యక్ష కార్యవర్గంలో జిల్లాకు జిల్లాకు తొలిసారి ప్రాతినిధ్యం లభించింది. తెనాలిలో ఆదివారం నిర్వహించిన రాష్ట్ర మహాసభల్లో నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్ష కార్యవర్గంలో ఐదుగురు ప్రసిద్ధ సాహితీవేత్తలను ఎన్నుకున్నారు. మూడేళ్ల వరకూ కొనసాగే ఈ కార్యవర్గంలో ప్రముఖ కథా, నవలా రచయిత డాక్టర్ కేతు విశ్వనాథరెడ్డి (అనంతపురం), యోగి వేమన విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.ఈశ్వరరెడ్డి (కడప), ద్రవిడ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ కిన్నెర శ్రీదేవి (కుప్పం), ప్రముఖ సినీ రచయిత సాయి మాధవ్ (గుంటూరు)తో పాటు నల్లి ధర్మారావు (శ్రీకాకుళం)లను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని అరసం జాతీయ కార్యదర్శి పెనుగొండ లక్ష్మీనారాయణ ప్రతిపాదించగా, మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ధర్మారావు జర్నలిస్టుగానే కాకుండా కవిగా, రచయితగా తెలుగు రాష్ట్రాల్లో సుపరిచితులు. 2018లో ప్రజా పాటల కవిగా గుర్రం జాషువా అవార్డు, కవితా విభాగంలో రావి రంగారావు సాహిత్య పీఠం అవార్డు, జర్నలిజం విభాగంలో తెలుగు అకాడమీ ఉగాది పురస్కారం, దూసి ధర్మారావు స్మారక అవార్డులను అందుకున్నారు. అరసం రాష్ట్ర అధ్యక్ష కార్యవర్గానికి ఎన్నికైన సందర్భంలో పలువురు హర్షం వ్యక్తం చేశారు.

వైసిపి కార్యాలయానికి స్థలం మంజూరు చేయాలి

టెక్కలి, రూరల్: టెక్కలి, కోటబొమ్మాళిలో వైసిపి కార్యాలయాల నిర్మాణానికి స్థలం మంజూరు చేయాలని సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డిని కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ కోరారు. సబ్ కలెక్టర్‌ను సోమవారం కలిసి మాట్లాడారు. నందిగామ మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయాలని కోరారు. 22 యాక్టు ఉన్న భూములను పరిశీలించి తగాదాలు లేనివి తొలగించాలని కోరారు. సబ్ కలెక్టర్‌ను కలిసిన వారిలో కోటబొమ్మాళి జెడ్‌పిటిసి దుబ్బ వెంకటరావు, ఎంపిపి ప్రతినిధి ఆర్.ఉమామహేశ్వరరావు, నందిగాం ఎంపిపి ఎం.శ్రీరామ్మూర్తి, సత్తారు సత్యం, తమ్మనగారి కిరణ్, టిబిజి గుప్తా, చిన్ని జోగారావు పాల్గొన్నారు.

రోగులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

110 మందికి వైద్య పరీక్షలు

పొందూరు: గ్రామాల్లో 104 వాహనం ద్వారా అందజేస్తున్న వైద్య సేవలను రోగులు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి శివశంకర్ అన్నారు. మండలంలోని కనిమెట్టలో 104 ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ మేరకు 110 మంది బాలింతలకు, గర్భిణులకు, వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. అలాగే మంచం పట్టిన రోగుల ఇళ్ల వద్దకు వెళ్లి వైద్యం అందజేశారు. ఎంఎల్‌హెచ్‌పి సుభాషిణి, ఎఎన్ఎం లీలాకుమారి, ఎంపిహెచ్‌డబ్ల్యు ధనారావు, ఆశా కార్యకర్తలు రమణమ్మ, సీతమ్మ, జయలక్ష్మి పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో కాలి బూడిదైన ధాన్యం బస్తాలు

30 బస్తాల ధాన్యం దగ్ధం

సోంపేట: మండలంలోని పలాసపురానికి చెందిన రైతు దున్న బైరికి చెందిన 30 బస్తాల ధాన్యం ఆదివారం రాత్రి సంభవించిన అగ్ని ప్రమాదంలో కాలి బూడిదయ్యాయి. గ్రామానికి ఆనుకొని ఉన్న పొలంలో ఇటీవల నూర్పిడి చేసిన 30 ధాన్యం బస్తాలను గడ్డితో కప్పి ఉంచాడు. ఆదివారం రాత్రి ఇంటికి వచ్చిన తర్వాత సోమవారం ఉదయం చూసేసరికి అవి అగ్నికి ఆహుతై ఉన్నట్లు చెప్పాడు. ప్రమాదానికి కారణాలు తెలియరాలేదు. అప్పు చేసి పంట పండించానని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరాడు.

భారీ వాహనాలతో అవస్థలు

ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

ప్రజాశక్తి - కొత్తూరు

మండల కేంద్రమైన నాలుగు రోడ్ల కూడలిలోని పాలకొండ రోడ్డులో ఒకేసారి మూడు అతి భారీ వాహనాలు వచ్చాయి. దీంతో ప్రజలు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వాహనా దారులు ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఈ భారీ వాహనాలు రాకతో విద్యుత్ సరఫరా నిలుపుదల చేయడంతో వినియోగదారులు అవస్థలు పడ్డారు. ఇలాంటి రాత్రి పూట ప్రయాణం చేస్తే ట్రాఫిక్ ఇబ్బందులు తప్పుతాయని వాహనదారులు అభిప్రాయపడుతున్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న ఎస్ఐ గోవింద్ తన సిబ్బందితో వచ్చి ట్రాఫిక్ సమస్య పరిష్కరించారు.

ఆర్థిక వ్యవహారాలపై అవగాహన అవసరం

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ భూషణరావు

ప్రజాశక్తి - ఆమదాలవలస/సరుబుజ్జిలి

సైబర్ మోసాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ... ఆర్థిక వ్యవహారాలపై అవగాహన అవసరమని సరుబుజ్జిలి ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ రాంబిల్లి భూషణ్‌రావు అన్నారు. సరుబుజ్జిల్లోని ప్రభుత్వ కళాశాలలో ఆర్‌బిఐ పథకంలో భాగంగా యూనియన్ బ్యాంకు సౌజన్యంతో ఎస్ఎస్‌టి స్వచ్ఛంద సంస్థ నిర్వహణలో ఆర్థిక అక్షరాస్యత విద్యార్థులకు సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పలానా బ్యాంకు నుంచి మాట్లాడుతున్నామని ఎవరైనా ఫోన్లు చేసి మన బ్యాంకు అకౌంటు వివరాలను అడిగితే సమాచారాన్ని ఇవ్వవద్దని సూచించారు. డబ్బు ఆశ చూపుతూ వచ్చే ఈ మెయిల్స్, ఎస్ఎంఎస్ కాల్స్ వల్ల మోసపోవద్దని అన్నారు. బ్యాంకు అకౌంట్ నంబరు, మరే ఇతర సమాచారాన్ని ఎవరికీ ఈమెయిల్, ఫోన్ ద్వారా వెల్లడించవద్దని సూచించారు. ఎటువంటి మోసపూరిత ఆఫర్ల విషయాలలోను మోసపోవద్దని తెలిపారు. సిఎఫ్ఎల్ కో-ఆర్డినేటర్ చిగురుపల్లి వెంకటేష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి సురక్ష బీమా వార్షిక ప్రీమియం రూ.20తోనే రూ.2 లక్షల ప్రమాద బీమా లభిస్తుందని తెలిపారు. 18 నుంచి 70 ఏళ్ల వయసు గల వారు అర్హులని పేర్కొన్నారు. డిజిటల్ పేమెంట్స్ వాటి వల్ల కలిగే లాభాలను వివరించారు. అధ్యాపకులు కృష్ణమూర్తి, ఎన్ఎస్ఎస్ పిఒ రాంప్రసాద్, రామారావు, సిఎఫ ఎల్ సిబ్బంది రామారావు పాల్గొన్నారు.

మల్లన్న తలపాగాను ఊరేగిస్తున్న చేనేత కార్మికులు

మల్లన్న తలపాగా ఊరేగింపు

ప్రజాశక్తి - పొందూరు

శ్రీశైలం మల్లన్న స్వామికి పొందూరు చేనేత కార్మికులు నేసిన ప్రత్యేకమైన తలపాగాను పట్టణంలోని చేనేతవాడలో సోమవారం ఊరేగించారు. ఏటా పొందూరు పట్టణానికి చెందిన ఇద్దరు చేనేత కార్మికులకు తలపాగా, ప్రత్యేకవస్త్రాల తయారీకి శ్రీశైలం దేవస్థానం అధికారులు అనుమతిస్తారు. ఈ మేరకు మండల కేంద్రం లావేటి వీధికి చెందిన కందాన శంకరరావు తలపాగా, భ్రమరాంబకు పసుపు అంచు చీర, బసవన్నకు ఎరుపు అంచు పంచ, గణపతికి పంచెను నేశారు.

అశ్రునయనాలతో అంత్యక్రియలు

ప్రజాశక్తి - జలుమూరు

చింతపల్లిలో సిఆర్‌పిఎఫ్ ఎఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న మండలంలోని ఊడికలపాడుకు చెందినజమ్ము లింగమూర్తి(53) అస్వస్థతకు గురయ్యారు. ఆస్పత్రికి తరలిస్తుండగా ఆదివారం మృతి చెందారు. సోమవారం ఉదయం ఆయన మృతదేహాన్ని స్వగ్రామం తీసుకొచ్చారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు అశ్రునయనాల మధ్య ర్యాలీగా శ్మశాన వాటికకు చేరుకున్నారు. సిఆర్‌పిఎఫ్ బెటాలియన్ కమాండర్ ఆధ్వర్యంలో పోలీసులు మూడుసార్లు గాలిలోకి కాల్పులు జరిపారు. అనంతరం ఆయన చితికి నిప్పు పెట్టారు. మృతునికి భార్య చిన్నమ్మడు, కుమారుడు బాలు ఉన్నారు. ఎస్ఐ పి.పారినాయుడు, తన సిబ్బందితో పాల్గొన్నారు.

జీడి తోటల్లో అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి - మెళియాపుట్టి

మండలంలోని సవర మర్రిపాడు వద్ద జీడి తోటల్లో మంటలు వ్యాపించాయి. పెద్దింటి అప్పలస్వామి, కృష్ణారావు, భీమరాజు, సవర తులసమ్మ, జగ్గారావు, అప్పలమ్మ, దారపు వీరన్న, మోహనరావు, తలగాన అప్పన్న, సిరిపురం మన్మథరావు, ఇప్పిలి రామారావు, పత్తి లక్ష్మీకాంత, చిరంజీవి, తదితర రైతులకు చెందిన 15 ఎకరాల్లో సోమవారం సాయంత్రం మంటలు వ్యాపించాయి. అగ్ని ఖీలలకు జీడి, టేకు, నీలగిరి చెట్లు పాడయ్యాయి. పూత దశలో ఉన్న జీడి పంటకు అపార నష్టం వాటిల్లింది. టెక్కలి అగ్నిమాపకశాఖ సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. స్థానిక రెవెన్యూ సిబ్బంది ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు.

దగ్ధమవుతున్న జీడి తోట

ధర్నా చేస్తున్న నాయకులు

రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

తల్లి ద్వారా వారసత్వంగా సంక్రమించిన భూమిని ధర్మాన ఉదయ్‌భాస్కర్‌కు కట్టబెట్టేందుకు రెవెన్యూ అధికారులు ప్రయత్నిస్తూ బాధిత కుటుంబానికి అన్యాయం చేస్తున్నారని దళిత హక్కుల పోరాట సమితి నాయకులు అనపాక షణ్ముఖరావు డిమాండ్‌ చేశారు. ఈ మేరకు నగరంలోని తహశీల్దార్‌ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాత్రునివలస రెవెన్యూ గ్రామంలో పాత సర్వే నంబరు 577, కొత్త సర్వే నంబరు 162/4 లో మంగి రాజప్పడు సాగు చేశారని, ఆయన వద్ద కోలా లలిత తల్లి బొమ్మాళి కాళీయమ్మ కొనుగోలు చేసినట్టు తెలిపారు. ఆ భూమిని వారసత్వంగా లలితకు సంక్రమించినట్టు వివరించారు. 35 ఏళ్ల సాగు అనుభవంలో ఉన్న భూమికి ఎటువంటి సంబంధం లేని వ్యక్తికి 2006 రెవెన్యూ రికార్డులు మార్చేసి భూ వివాదానికి రెవెన్యూ అధికారులు తెరలేపారని ఆరోపించారు. అనంతరం తహశీల్దార్‌ ఎన్‌.వెంకటరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బలగ రామారావు, ముడిదాన భాస్కరరావు, కారిగ్గి కృష్ణ, పంచిరెడ్డి అప్పారావు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఉప్పాడ సూర్యనారాయణ, తవుడు బెహరా, కొల్లి దుర్గారావు, రామకృష్ణ పాల్గొన్నారు.

చిత్రపటం వద్ద నివాళ్లర్పిస్తున్న విద్యార్థులు

సరోజినీనాయుడుకి నివాళి

లావేరు: మండలంలోని మురపాక శాఖాగ్రంథాలయంలో జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా భారత కోకిల సరోజినీ నాయుడు జయంతి వేడుకలు సోమవారం నిర్వహించారు. తొలుత ఆమె చిత్రపటానికి గ్రంథాలయాధికారి మరపాక శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సరోజినీ నాయుడు 1879 ఫిబ్రవరి 13న వరద సుందరీ దేవి, అఘోరాణాద్‌ చటోపాధ్యాయులకు జన్మించారని అన్నారు. ఈమె స్వాతంత్ర్య సమరయోధురాలిగా పోరాటాలు చేశారని గుర్తుచేశారు. 1925 డిసెంబరులో కాన్పూర్‌లో నిర్వహించిన అఖిల భారత జాతీయ కాంగ్రెస్‌కు తొలి మహిళా అధ్యక్షులు, స్వాతంత్ర్య భారతదేశపు తొలి మహిళా గవర్నర్‌గా పనిచేశారని అన్నారు. రచయిత, కవయిత్రి, సమాజ సేవకురాలుగా పని చేశారని అన్నారు. ప్రభుత్వం భారత కోకిల అనే బిరుదు ఇచ్చారని చెప్పారు. అనంతరం ఆమె చరిత్రపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకులు జి.షణ్ముఖరావు, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

స్పర్శపై అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు

కుష్టు వ్యాధిపై అవగాహన అవసరం

పోలాకి: కుష్టు వ్యాధిపై అవగాహన అవసరమని వైద్యాధికారి డా.శ్రీనాథ్‌ అన్నారు. సోమవారం కెజిబివి పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధిని సకాలంలో చికిత్స చేసుకోవడం ద్వారా పూర్తిగా నయమవుతుందని అన్నారు. జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు నిర్వహించిన స్పర్శ కార్యక్రమం విజయవంతమైందని ఆరోగ్య విస్తరణాధికారి రవికుమార్‌ అన్నారు. పోలాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సచివాలయాల్లో, గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పించినట్లు చెప్పారు. కుష్టు వ్యాధి మైకో బాక్టీరియా లెప్రే వల్ల కలుగుతుందని చెప్పారు. స్పర్శ జ్ఞానం లేని రాగి రంగు నూనెవలె మెరిసే మచ్చలు, కనుబొమ్మలు రాలిపోవడం, ముక్కు నుంచి రక్తం కారడం వంటి లక్షణాలు ఈ వ్యాధిలో ఉంటాయని చెప్పారు. గంగివలస కెజిబివిలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఈశ్వరమ్మ, పిహెచ్‌ ఎన్‌, శేఖర్‌బాబు, రత్నం, ఆశ, అంగన్వాడీలు పాల్గొన్నారు.

బాలలతో పనులు చేయించడం నేరం

మెళియాపుట్టి: బాలబాలికలతో పనులు చేయించడం నేరమని తహశీల్దార్‌ పి.సరోజని అన్నారు. సోమవారం మండలంలోని చాపర గ్రామంలోని పలు ఫ్యాక్టరీలను, రైస్‌ మిల్లులను తహశీల్దార్‌ ఆధ్వర్యంలో చైల్డ్‌లైన్‌ అధికారులు, ఎస్‌ఈబి సిబ్బంది, పోలీసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు అక్కడ సిబ్బందికి బాల కార్మికులను పనిలోకి తీసుకుంటే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో శాఖల అధికారులు పాల్గొన్నారు.

శివరాత్రి ఉత్సవ ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి- జలుమూరు

మహా శివరాత్రి సందర్భంగా ఈ నెల 18 నుండి 20వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరుగునున్న ఉత్సవాలకు శ్రీముఖలింగంలోని శ్రీముఖలింగేశ్వర ఆలయం వద్ద చేస్తున్న ఏర్పాట్లను దేవాదాయశాఖ అసిస్టెంట్‌ సూర్యప్రకాష్‌రావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్వామి వారి దర్శనానికి వచ్చే యాత్రికులకు చేస్తున్న ఏర్పాట్లను ఇఒ ప్రభాకరరావును అడిగి తెలుసుకున్నారు. ఆలయం వద్ద ఏర్పాటు చేస్తున్న బారికేడ్లను పరిశీలించారు. క్యూ లైన్‌లో ఉండే యాత్రికులకు తాగునీరు సదుపాయం కల్పించాలన్నారు. కలెక్టర్‌, మంత్రికి తప్ప గర్భగుడిలోకి ఎవరినీ విడిచిపెట్టవద్దని అన్నారు. ఉత్సవం సందర్భంగా యాత్రికులకు కావాల్సిన సదుపాయాలకు డోనర్లను

దేవాదాయ సిబ్బందికి సూచనలు చేస్తున్న సూర్యప్రకాశరావు

సంప్రదించాలని ఇఒ సూచించారు. చక్రతీర్థ స్నానాలు రోజున స్వామివారిని వంశధార నదీ తీరానికి తీసుకెళ్లే రహదారిని శుభ్రం చేయించాలన్నారు. ఆలయం వద్ద లైటింగ్‌ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన ఉత్సవ ఏర్పాట్లపై ఇఒకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో దేవదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

సిబ్బంది అభియోగాలపై వివరాల సేకరణ

ప్రజాశక్తి- మెళియాపుట్టి

మండలంలోని సామాజిక తనిఖీలో అభియోగాలు మోపబడిన పలువురు సిబ్బందిపై విజిలెన్స్‌ జిల్లా అధికారి బి.లవరాజు వివరాలు సేకరించారు. సోమవారం ఆయన మండలంలోని ఉపాధి హామీ కార్యాలయం ఆవరణలో అభియోగాలు మోపబడిన సిబ్బందితో సమావేశమయ్యారు. 13, 14, 15వ విడతల్లో నిర్వహించిన సామాజిక తనిఖీల్లో భాగంగా రికార్డులలో తేడాలు, ఎం బుక్‌లో తేడాలు, చనిపోయిన మొక్కలకు వివరణకు సంబంధించిన రీప్లేస్మెంట్‌ ఫోటోలు సేకరించారు. పనుల వద్ద సూచికలు లేవని సామాజిక తనిఖీ సిబ్బంది గుర్తించిన మేరకు సూచికలను ఏర్పాటు చేసి సాంకేతిక సిబ్బంది ఫోటోలు అందజేశారు. జిల్లా విజిలెన్స్‌ అధికారి లవరాజు మాట్లాడుతూ వీరందరికీ ప్రత్యేకంగా హియరింగ్‌ చేసి పూర్తి వివరాలు డ్వామా

వివరాలను సేకరిస్తున్న లవరాజు

పీడీకి అందజేయన్నట్లు తెలిపారు. అభియోగాలు రుజువైన సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఆయనతోపాటుగా అసిస్టెంట్‌ జిల్లా విజిలెన్స్‌ అధికారి సురేష్‌, హెచ్‌ఆర్‌ మేనేజర్‌ శ్రవణ్‌కుమార్‌, ఎంపిడిఒ పడాల చంద్రకుమారి, ఎపిడి రవి, ఎపిఒ సురేష్‌, ఈసి ఆదినారాయణరెడ్డి, క్షేత్ర స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

పలువురి పరామర్శ

ప్రజాశక్తి- కవిటి

మండలంలోని దూగానపుట్టుగ సర్పంచ్‌ దూగాన భద్రాచలంను మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజీ సోమవారం పరామర్శించారు. భద్రాచలం తల్లి సరోజనమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న శివాజీ ఆయన నివాసానికి చేరుకుని సరోజనమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఆమె మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్‌ను ఓదార్చారు. ఆయనతో పాటు దీనబందు, డి.మోహనరావు, డి.శ్యామ్‌, తదితరులు ఉన్నారు.

కూన రవి...

పొందూరు: మండలంలోని తాడివలసలో టిడిపి

కవిటి : నివాళులర్పిస్తున్న గౌతు శివాజీ

నాయకుల కుటుంబాలను సోమవారం పరామర్శించారు. అనంతరం సర్పంచ్‌ మనెమ్మ గృహంలో విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల్లో సానుభూతి కోసమే కోడి కత్తి కేసును, వివేకా హత్య కేసును వాడుకున్నారని స్పష్టమవుతోందని, శవరాజకీయాలు చేయడం వైసిపికి, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి అలవాటేనని విమర్శించారు. లోకేష్‌ పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతుంటే, ప్రభుత్వం పోలీసులతో తప్పుడు కేసులు పెట్టించి అడ్డుకునేందుకు కుయుక్తులు పన్నుతుందని ఆరోపించారు. ఈయనతో పాటు పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.

సువ్వారి గాంధీ...

బూర్జ : టిడిపి మండల అధ్యక్షులు వావిలాపల్లి రాంజి తల్లి, అల్లెన ఎంపిటిసి శ్రీరామవరప్రసాదమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైసిపి సీనియర్‌ నాయకులు సువ్వారి గాంధీ వారి కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శంచారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అలాగే లాభాంలో దువ్వరపు రమణ అత్త అంపోలు నారాయణమ్మ మృతి చెందడంతో ఆయనను పరామర్శించారు. ఆయనతో పాటు పొడాలి ఆదినారాయణ, రాజారావు తదితరులు ఉన్నారు.

బుర్రకథ ప్రదర్శిస్తున్న లోకనాథం బృందం

ఆలోచింపజేసిన బుర్రకథ

ప్రజాశక్తి- కవిటి

మండలంలోని నెలవంక ప్రాథమిక పాఠశాలలో బి.గొనపపుట్టుగ గ్రామానికి చెందిన బాలక లోకనాథం బృందం ప్రదర్శించిన 'ఓ విద్యార్థి మేలుకో' బుర్రకథ విద్యార్థుల మదిలో పలు ఆలోచనలను రేకెత్తించింది. ప్రస్తుతం విద్యా వ్యవస్థ, విద్యార్థుల తీరు కళ్లకు కట్టినట్టు చూపించారు. చదువుకుంటే బంగారు భవిష్యత్‌...చదవకుంటే బతుకు భారం అంటూ లోకనాథం ప్రదర్శించిన బుర్రకథ గ్రామస్తుల ప్రశంసలు అందుకుంది. కార్యక్రమంలో హెచ్‌ఎం కె.శివరాంప్రసాద్‌, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కచేరి

ఉద్దానం కళాకారుల ఆధ్వర్యంలో కొరికానపుట్టుగ గ్రామంలో సోమవారం జరిగిన కచేరి ఆకట్టుకుంది. కరగాన లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శ్రీ భూలోకమాత అమ్మవారి ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ కచేరికి పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో శ్రోతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదానంలో అధిక సంఖ్యలో యాత్రికులు పాల్గొన్నారు.

టిడిపి ఎమ్మెల్సీ ఎన్నికల మోనటరింగ్ కమిటీ నియామకం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

టిడిపి ఎమ్మెల్సీ ఎన్నికల మోనటరింగ్‌ కమిటీ సభ్యులుగా పి.ఎం.జె.బాబు, బొనిగి భాస్కరరావులు నియామకమయ్యారు. ఈ మేరకు నగరంలోని టిడిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి టిడిపి అభ్యర్థిగా డాక్టర్‌ వేపాడ చిరంజీవిరావును పార్టీ ప్రతిపాదించిందని తెలిపారు. టిడిపి శ్రేణులు అందరూ పట్టభద్రుల ఓటర్ల జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించి బోగస్‌ ఓటర్లను గుర్తించి అట్టి జాబితాలను జిల్లా పార్టీ కార్యాలయంలో అందచేయాలని సూచించారు. వచ్చిన వినతులను జిల్లా ఎన్నికల అధికారులకు పంపిస్తామని తెలిపారు.

ఘనంగా ఓం శాంతి సిల్వర్ జూబ్లీ

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ఓం శాంతి సిల్వర్‌ జూబ్లీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సురంగి రాజా క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన ద్వాదశ జ్యోతిర్లింగ ప్రదర్శన చూపరులకు ఆకట్టుకుంది. మహాశివరాత్రి వరకు ఈ ప్రదర్శన ఉంటుందని తెలిపారు. ఈసందర్భంగా శివరాత్రి ఉపవాస జాగరణ ఆధ్యాత్మిక రహస్యం, ప్రవచనాలు చెప్పారు. శ్రీ వెంకటేశ్వర మ్యూజిక్‌ అండ్‌ డాన్స్‌ అకాడమీ ఆధ్వర్యాన నాట్య గురువు శృతి పట్నాయక్‌, చిన్న గురుస్వామి ఆధ్వర్యాన నిర్వహించిన కూచిపూడి ప్రదర్శన ఆహూతులను అలరించింది. కార్యక్రమంలో స్వర్ణ భారతి విద్యా సంస్థల చైర్మన్‌ చాట్ల తులసీదాస్‌రెడ్డి, ఓం శాంతి బ్రహ్మకుమారీలు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

సహారా డిపాజిట్లు చెల్లించాలి

సిఐకి వినతిపత్రం అందిస్తున్న ఏజెంట్లు

ప్రజాశక్తి- టెక్కలి, రూరల్

సహారా ఇండియా పరివార్‌లో జమ చేసిన డబ్బులు, డిపాజిట్లు మంజూరు చేయాలని సహరా ఏజెంట్లు సబ్‌ కలెక్టర్‌ రాహుల్‌కుమార్‌రెడ్డి, సిఐ చంద్రమళికి సోమవారం ఫిర్యాదు చేశారు. పది ఏళ్ల క్రితం ఖాతాదారులు డిపాజిట్‌ చేసిన సోమ్ముకు గడువు ముగిసినప్పటికీ కోర్టులో కేసు ఉందని ఖాతాదారులను నమ్మించి ప్రలోభాలకు గురిచేస్తున్నారని తెలిపారు. వాస్తవంగా డిపాజిట్‌దారులకు చెల్లించాల్సిన సోమ్ములకు, కోర్టు కేసుకు ఎటువంటి సంబంధంలేదని అన్నారు. ఖాతాదారులకు డిపాజిట్‌లు చెల్లించడంలో ఆలస్యం అవుతున్న కారణంగా ఏజంట్లుగా తమపై మానసిక, భౌతికదాడులకు ఖాతాదారులు పాల్పడుతున్నారని అన్నారు. దీనిపై స్పందించి తమకు న్యాయం చేయాలని కోరుతూ వినతిపత్రం ఆందించారు. స్థానిక సిబ్బంది, కార్యాలయంపై కేసు నమోదు చేయాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో ఎస్‌.ధర్మారావు, బలగ భుజంగరావు, అంధవరపు తిరుమల రావు, బరాటం వెంకటరమణ, బగాది లోకనాథం, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలరుపై చర్యలు తీసుకోవాలి

టెక్కలి : సంతబొమ్మాళి మండలం జగన్నాథపురం పంచాయతీ జగన్నాథపురం గ్రామానికి చెందిన రేషన్‌ డీలర్‌ అక్రమాలపై చర్యలు తీసుకోవాలని సర్పంచ్‌ జోగి రాములమ్మ సబ్‌ కలెక్టర్‌ రాహుల్‌ కుమార్‌రెడ్డికి సోమవారం ఫిర్యాదు చేశారు. సోమవారం నిర్వహించిన స్పందనలో సబ్‌ కలెక్టర్‌ను ఆమె కలిసి మాట్లాడారు. సరుకులు ఆడిగితే దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. డీలర్‌ పరిధిలో సుమారు 44మంది లబ్ధిదారులు ఉన్నారని, సరుకులు అందివ్వకుండా నల్లబజారులో ఆమ్ముకుంటున్నారని తెలిపారు. ఈ విషయమై గతంలో సంతబొమ్మాళి తహశీల్దార్‌కి, సివిల్‌ సప్లయ్‌ అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదని

గేటు ముందు నిరసన తెలుపుతున్న లబ్ధిదారులు

తెలిపారు. డీలర్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. అంతకుముందు కార్యాలయం గేటు వద్ద నినాదాలు చేసి, నిరసన తెలిపారు. ఆమెతో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్ : సాయం అందజేస్తున్న సభ్యులు

పలువురి ఆర్థికసాయం

టెక్కలి రూరల్: మండలంలోని రావివలస గ్రామానికి చెందిన నిరుపేద కొన్న కాంతారావు కుమార్తె లలిత వివాహానికి తెలంగాణలో డిఎస్‌పిగా పని చేస్తున్న సర్లాన రాంబాబు రూ.10వేలు ఆర్థిక సాయం చేశారు. సోమవారం రావివలస సర్పంచ్‌ బాలకృష్ణ ఆ మొత్తాన్ని అందజేశారు. కార్యక్రమంలో సర్లాన సుధాకర్‌, తదితరులు పాల్గొన్నారు.

క్షతగాత్రునికి..

పలాస: మున్సిపాలిటీలోని 19వ వార్డు సూదికొండ గ్రామానికి చెందిన తోట పున్నన్న, గుర్రయ్యల అల్లుడు బొంతల తవిటిరాజు ఇటీవల జరిగిన ప్రమాదంలో కాలు విరిగింది. నాటి నుంచి మంచానికే పరిమితమయ్యాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న వార్డు కౌన్సిలరు ప్రతినిధి శిష్టు గోపి రూ.6వేలు, 2వ వార్డు కౌన్సిలరు ప్రతినిధి బడగల బల్లయ్య రూ.2వేలు ఆర్థిక సాయం చేశారు. రెండు నెలలకు సరిపడ నిత్యావసర సరుకులు అందించారు. వారితో పాటు తోట సిమ్మయ్య, యువకులు మాణిక్యం, సారథి, మార్పు చిన్న, తోట రాము, రామస్వామి, బాధిత కుటుంబ సభ్యులు పున్నమ్మ, గురయ్య, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి వైద్యానికి...

శ్రీకాకుళం అర్బన్ : కోటబొమ్మాళి మండలం తాటిపర్తికి చెందిన 13 రోజుల వయసు ఉన్న చిన్నారి అనురాధ ఎక్యూట్‌ రెస్పిరేటరీ డిస్ట్రెష్‌ సింద్రోం అనే శ్వాసకోశ వ్యాధితో బాధపడుతుంది. నిరుపేద కుటుంబానికి చెందిన ఈ పాపను ఆస్పత్రిలో వైద్యం చేయించడం తల్లిదండ్రులు దిలీప్‌, మధులకు కష్ట సాధ్యమైంది. ఇప్పటికే పాప వైద్యానికి రూ.4 లక్షల వరకు ఖర్చు చేశారు. ఆపై వైద్య సేవలు అందించడానికి డబ్బులు లేక సాయం కోసం ఎదురు చూస్తున్నారు. విషయం తెలుసుకున్న సిక్కోలు స్వచ్ఛంద సేవా సమితి, దిలీప్‌ స్నేహితులు కలిసి రూ.45 వేలు ఆర్థికసాయం అందజేశారు.

పలాస : సాయం అందజేస్తున్న సభ్యులు

బ్యాంకు ఖాతాదారులకు వైద్య శిబిరం

ఖాతాదారులకు వైద్యసేవలు అందిస్తున్న వైద్య సిబ్బంది

ప్రజాశక్తి- పలాస

పలాస ది విశాఖ కో-ఆపరేటివ్‌ బ్యాంకు కస్టమర్లకు శ్రీకాకుళం కిమ్స్‌ ఆస్పత్రి, వైద్య బృందం సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. బ్యాంక్‌ డైరెక్టర్లు జె.వి.వి. సత్యనారాయణ, సిఎ శాస్త్రీ మాట్లాడుతూ బ్యాంక్‌ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలన్నారు. జిల్లాలో ప్రముఖ వ్యాపార కేంద్రంగా పలాస ఉందని చెప్పారు. డిపాజిట్లు, ఖాతాదారులను అధిక సంఖ్యలో చేర్పాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్‌ చైర్మన్‌ వజ్జ బాబురావు, నేషనల్‌ కన్స్యూమర్‌ రైట్స్‌ కమిషన్‌ వైస్‌ చైర్మన్‌ డాక్టర్‌ కుమార్‌నాయక్‌, జోనల్‌ మేనేజర్‌ రమణమూర్తి, బ్యాంక్‌ క్యాషియర్‌ క్రాంతినాయక్‌, కిమ్స్‌ ఆస్పత్రి ఎమ్‌డి రమణారావు, ఎజిఎం డోల లవకుమార్‌, సిపిఐ కార్యదర్శి చాపర వేణుగోపాల్‌ పాల్గొన్నారు.